JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 329 18 శనివారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఉద్యోగులను సస్పెండ్ చెయ్యాలి

జనసైన్యం సిటి

కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగినిని లైంగికంగా వేధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వీరిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని శుక్రవారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందని న్యాలపట్ల రాజు పైడిపల్లి రాజులు తెలిపారు.

ఈ సందర్భంగా సిపిఐ సహాయ కార్యదర్శులు న్యాలపట్ట రాజు,పైడిపల్లిరాజు, లు మాట్లాడుతూ ... మున్సిపల్ కార్యాలయంలో ఎన్నడు లేని విధంగా లైంగిక వేదింపులు ఆరోపణలు రావడం చాలా బాధాకరమని ఉద్యోగులు తమ పని తను చేసుకునే సందర్భంలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడి అక్కడికి రా ఇక్కడికి రా అంటూ వేధించడం ఇష్టం వచ్చినప్పుడు ఫోన్ చేయడం, బెదిరించడం ఏదో పని చెప్పి నువ్వు పని చేస్త లేవు నీపై ఉన్నత స్థాయి అధికారులకుపిర్యాదు చెప్తామని చెప్పి



లొంగదీసుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. ఏకంగా కార్యాలయంలోనే అసభ్య కరంగా ప్రవర్తించడం బయటికి వెళ్దాం పా అంటూ బెదిరించడం చూస్తుంటే మహిళలకు ఎంత భద్రత ఉందో అర్థం అవుతుంది అన్నారు. నిత్యం ఏదో ఒక పనిమీద వందలాదిమంది మహిళలుమున్సిపల్ కార్యాలయానికి వస్తారని ఇలాంటి సంఘటనలు బయట తెలిస్తే రావడానికి కూడా భయపడతారని పేర్కొన్నారు. మేము చెప్పిన చోటికి రాకుంటే నీ ఉద్యోగం పీకేస్తామని హుకుంజారీ చేసి లొంగదీసుకోవాలనేటువంటి కుట్రలకు పాల్పడడం సిగ్గుచేటు చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మహిళ ఉద్యోగులను వేధింపులు చేస్తున్నారని ఉన్నతాధికారులకు చెబితే నీవు అధికారులకు చెపుతావా అని బెదిరించి ఇంకా ఎక్కువ వేధింపులు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే మహిళ ఉద్యోగినిని వేధింపులకు గురి చేస్తున్న ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని, వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని న్యాలపట్ట రాజు, పైడిపల్లి రాజులు డిమాండ్ చేశారు. స్పందించిన మేయర్ ఈ సమస్య పైన మహిళా అధికారులతో కమిటీ వేశామని కమిటీ రిపోర్ట్ రెండు రోజుల్లో వస్తుందని రిపోర్ట్ రాగానే వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బ్రాహ్మణ పెల్లి యుగంధర్ , జువ్వాజి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..



జనసైన్యం సిటి

కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్-1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, తిమ్మాపూర్, చిగురుమామిడి తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అప్పు తీర్చని వ్యక్తికి జైలు శిక్ష జరిమానా



జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లాలో చెక్కు బౌన్స్ కేసులో నిందితుడు గంగ సంతోష్ కుమార్కు కరీంనగర్ కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. తీగలగుట్టపల్లికి చెందిన కత్తెర రాజేశం వద్ద 2016లో సంతోష్ కుమార్ రూ.2 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించడానికి 2019లో ఇచ్చిన రూ.3.25 లక్షల చెక్కు బౌన్స్ కావడంతో రాజేశం కోర్టును ఆశ్రయించారు. కేసు విచారించిన న్యాయమూర్తి శిక్షతో పాటు బాధితుడికి రూ.3.80 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.



## కాసారపు కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



## స్వప్నకు జన్మదిన శుభాకాంక్షలు



## శేఖర్‌కు జన్మదినశుభాకాంక్షలు

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు తగిన న్యాయం చేయాలి



**జనసైన్యం సిటి**

తేదీ 16/7/26 రోజున అమర జ్యోతి ప్రాంగణం లోని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, జిల్లా కోఆర్డినేటర్ మాడుగుల రాములు తెలంగాణ ఉద్యమకారులకు తగిన న్యాయం చేయాలని కమిటీకి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల వీరోచిత పోరాట ఫలితంగా మరియు బలిదానాల త్యాగాల ఫలితంగా నెరవేరింది అనేది ఒక చరిత్రత్మక సత్యం అని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రజలతో మమేకమై పోరాటానికి ముందు వరుసలో నిలిచి ఉద్యమాన్ని నడిపిన టీజేఏసీ శ్రేణుల పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీజేఏసీ కరీంనగర్ జిల్లా కమిటీ మరియు మండల గ్రామ కమిటీల పాత్ర కీలకమైనదనీ తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం చేయడానికి పలు సూచనలు చేశారు .

1 ఉద్యమకారులను రాష్ట్రస్థాయిలో పనిచేసిన ప్రధమ శ్రేణి ఉద్యమకారులుగా జిల్లా స్థాయిలో పనిచేసిన వాళ్లను రెండవ శ్రేణి మండల స్థాయిలో పనిచేసిన ఉద్యమకారులను మూడో శ్రేణి ఉద్యమకారులుగా వర్గీకరించాలని సూచించారు

2.గుర్తించబడిన ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలి .3.గుర్తించబడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి .4.ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం సన్మానం చేసి సన్మాన పాత్రలను ఇవ్వాలి.5.గుర్తించబడిన ఉద్యమకారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గెజిట్లో ప్రచురించాలి 6.ఉద్యమకారులకు ఆర్థికపరమైన పింఛన్/ గౌరవ భృతి / పారితోషికం ప్రకటించాలి 7.ఉద్యమకారుల సంక్షేమం కొరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి ఆర్థిక స్వాలంబన కొరకు వడ్డీ లేని రుణాలు లేదా పరిమిత వడ్డీతో కూడిన రుణాలు అందించాలి8.ఉద్యమకారులను ప్రభుత్వ పరంగా జరిగే ఉత్సవాలకు శాశ్వత ఆహ్వానితులుగా ఆహ్వానించాలి.9.వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు సరైన వాటా నిర్ణయించి అమలు చేయాలి .10.ఉద్యమకారులకు హెల్త్ కార్డ్స్ జారీ చేయాలి హెల్త్ కార్డ్స్ ద్వారా ప్రైవేటు మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందాల కృషి చేయాలి.11.ఉద్యమకారులకు విద్య ఉద్యోగ రంగాల లో రిజర్వేషన్ వర్తింపజేసి అమలు చేయాలి.12.ఉద్యమకారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.13.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యోగులకు ఒక ప్రత్యేక గౌరవం మరియు ఆర్థిక ప్రయోజనం జరిగేలా ఒక పథకాన్ని ప్రభుత్వం ప్రకటించాలి .

పైన తెలిపిన సూచనలతో కూడిన వినతి పత్రాన్ని ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కే. కేశవరావు, సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్ శోభన్ రెడ్డి గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గార్లకు సమర్పించడం జరిగిందని తెలిపారు . ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆహ్వానం మేరకు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు తెలిపారు ఈ సమావేశంలో టీజేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో 2014 ముందు టీజేఏసి లో పనిచేసిన కో చైర్మన్లు,కన్వీనర్లు, అధికార ప్రతినిధులు, నాయకులు టీఎన్జీవో పూర్వ అధ్యక్షులు హమీద్ రాజయ్య గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జిలు నల్లాల కనకరాజు ధర్మపురి మార్వాడి సుదర్శన్ వెంకట మల్లయ్య ఏనుగు మల్లారెడ్డి విజయానంద్, ప్రవీణ్ రామగుండం,డొంకెన రవి, ఆకుల మహేందర్ పెద్దపెల్లి,జే.వి. రాజు టి.రాజయ్య మంథని కవ్వా లక్ష్మారెడ్డి, డాగల సారయ్య హుస్నాబాద్ ముక్కెర రాజు,ఆవునూరి సమ్మయ్య హుజురాబాద్ గుడిపాటి రమణారెడ్డి, రేవెల్లి తిరుపతి, జూ నేద్ ,మానకొండూర్ మద్రి శ్రీనివాస్ యాదవ్, ఫయాజ్ అలీ, రమేష్ రెడ్డి నూనె కిరణ్, బొగ్గుల మల్లేశం శ్రీమంతుల సదానంద్ కరీంనగర్ కామ శ్రీనివాస్ చొప్పదండి ప్రభాకర్ రావు చుక్క గంగారెడ్డి జగిత్యాల , రాఘవులు కోరుట్ల, కర్ణాకర్ రావు మెట్పల్లి బోజ్జా కనకయ్య వేములవాడ రాచర్ల వెంకన్న సిరిసిల్ల మహిళా జేఏసీ నాయకులు సుమిత్ర, లలిత ,పుష్పలత, సుభద్ర ,వరలక్ష్మి, రేణుక, మాల మాలతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 21న రాష్ట్ర సదస్సు.



**జనసైన్యం సిటి**

రాష్ట్రంలోని టీజీ ఆర్టీసీ కార్గో లో పనిచేస్తున్న హమాలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 21 వ, తేదీన ఎం జీ బీ ఎస్. హైదరాబాద్ బస్టాండులో రాష్ట్ర సదస్సు జరుగును ఈ సందర్భంగా కరీంనగర్ కార్గో డిపో ముందు సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని డిపోల్లో కార్గో లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని కార్గో లను ప్రైవేటీకరణ చేయొద్దని ఏజెన్సీలకు అప్పగించవద్దని ఆర్టీసీ హోమాలి కార్మికులకు ఒక ఆర్టికల్ కు 20 రూపాయలు చెల్లించాలని దీనితోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తూ అమాలి కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఆర్టీసీ హాస్పిటల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి అలాగే రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో కార్మికులకు రెస్టు రూమలు ఏర్పాటు చేస్తూ కార్మికుల లైసెన్సులను, బస్సు పాస్ లను ప్రతి సంవత్సరం యధావిధిగా రెన్యువల్ చేయాలని తదితర డిమాండ్ల పైన రాష్ట్ర సదస్సు జరుగుతున్నది కావున ఈ సదస్సులో రాష్ట్రంలోని అన్ని డిపోల కార్గో అమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అమాలీలకు పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఆర్టీసీ కార్గో హమాలీ సంఘం నాయకులు లంక దాసరి లక్ష్మణ్, టి నరేష్ ,చిట్టి పోశయ్య, పప్పు శ్రీనివాస్, సతీష్, వీరయ్య తో పాటు అమాలి కార్మికులు పాల్గొన్నారు.

# ప్రముఖ విద్యావేత్త సోనమ్ వాంగ్చూక్ తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి



**జనసైన్యం సిటి**

దేశ ప్రముఖ విద్యావేత్త, ఇంజనీర్, పర్యావరణ పరిరక్షకుడు, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షకు ఎర్త్‌లింక్స్ N G O వ్యవస్థాపకుడు, మాజీ ౨ం౨ం కరీంనగర్ జిల్లా కార్యదర్శి కొరిమి సూర్యుడు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.కొరిమి సూర్యుడు మాట్లాడుతూ, "సోనమ్ వాంగ్‌చుక్ గారు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా దేశ యువత భవిష్యత్తు, విద్యా వ్యవస్థలో పారదర్శకత, న్యాయం కోసం పోరాడుతున్నారు. చీజుజు పేపర్ లీక్‌లు, పరీక్షల అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలి" అని అన్నారు.సోనమ్ వాంగ్‌చుక్ భారతదేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త, ఆలోచనాపరుడు, దేశ సంపద అని పేర్కొంటూ, లడఖ్‌లో విద్యా సంస్కరణల కోసం ౨ాజుజమీూ స్థాపన, ఆచరణాత్మక విద్యా విధానాల ప్రోత్సాహం, సౌరశక్తి ఆధారిత పర్యావరణహిత క్యాంపస్ నిర్మాణం, హిమాలయ ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి Ice Stupa సాంకేతికత అభివృద్ధి వంటి ఆయన సేవలను కొనియాడారు అలాంటి వ్యక్తి ఆరోగ్యం క్షీణిస్తున్న సందర్భంలో అన్ని రంగాల ప్రతినిధులు స్పందిస్తున్నా , కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటుందని ఆయన మండిపడ్డారు.సోనమ్ వాంగ్‌చుక్ చేస్తున్న 20 రోజుల శాంతియుత ర్యాలీకి విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కొరిమి సూర్యుడు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సంబంధిత వర్గాలతో చర్చలు జరిపి విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను పునరుద్ధరించాలని కోరారు.

# రన్నింగ్ కాలమ్

బియారెస్ హయాంలో
అంతులేని అప్పులు
వడ్డీలమోత మోయలేక
ఉడుకుతున్న పప్పులు

ప్రస్తుత ప్రభుత్వానికి
తలకుమించిన భారం
ఒట్టిపోయిన మట్టినుండి
పిండలేరు ఏ సారం



-పెనుగొండ
బసవేశ్వర్..

# భగవతి హై స్కూల్‌లో ఘనంగా విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు

జనసైన్యం సిటి



కరీంనగర్‌లోని భగవతి హై స్కూల్లో లిలి17-07-2026న విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల ద్వారా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, మిస్టర్ ప్రిఫెక్ట్, మిస్ ప్రిఫెక్ట్ పదవులకు విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు.

కార్యక్రమం పాఠశాల చైర్‌పర్సన్ శ్రీ బి. రమణారావు, డైరెక్టర్ శ్రీమతి బి. విజయలక్ష్మి, అకాడెమిక్ డైరెక్టర్ శ్రీ ప్రతాప్ సి. రెడ్డి సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేయడంతో ప్రారంభమైంది.ఈ ఎన్నికల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిలి తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించారు. ఈ సంవత్సరం ఎన్నికలను పూర్తిగా లిడిజిటల్ విధానంలోలి నిర్వహించడం విశేషం. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పారదర్శకంగా, వేగవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.ఎన్నికల నిర్వహణలో విద్యార్థులే అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, ప్రిసైడింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు వంటి వివిధ బాధ్యతలను స్వీకరించి సమర్థవంతంగా నిర్వహించారు. దీంతో వారికి ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ విధానం, ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన ఏర్పడింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శ్రీ బి. రమణారావు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుని అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటు కీలకమని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికలు మూలస్తంభమని వివరించారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇటువంటి ఎన్నికలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.డైరెక్టర్ శ్రీమతి బి. విజయలక్ష్మి మరియు అకాడెమిక్ డైరెక్టర్ శ్రీ ప్రతాప్ సి. రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలల్లో నిర్వహించే విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు భవిష్యత్‌లో బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యతో పాటు నాయకత్వం, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యతలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు.ఈ ఎన్నికల కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ప్రశంసలను అందుకుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థులలో పెంపొందించే వినూత్న కార్యక్రమంగా ఈ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి.

# ధ్యాన గురువు బ్రహ్మర్షి పత్రీజీ సినిమాను ఆదరించాలి



జనసైన్యం సిటి

ద్యాన గురువు బ్రహ్మర్షి పత్రీజీ సినిమాను ఆదరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ద్యాన పిరమిడ్ మాసర్స్ కోబ్బజి లక్ష్మి నర్సయ్య, గుమ్మల తిరుపతి అన్నారు. శుక్రవారం వేములకుర్తి గ్రామం లోని కళవేదిక లో బ్రహ్మర్షి పత్రీజీ సినిమా పోస్టర్ ను అవిష్కరణ చేసి అదివారం విడుదల అవుతున్న సినిమా ను అదరించాలని,మన ప్రాతంలో మెట్ పల్లి సాయికృష్ణ తియెటర్ లో ఉదయం 8-గంటలకు షో ప్రారంభం అవుతుందని ప్రజలు విక్షించి ధ్యాన ప్రస్థాన మహర్షి సుభాష్ పత్రిజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించి విజయవంతం చేయాలని,ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ధ్యాన యొక్క గొప్పతనాన్ని పరిచయం చేసి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించిన మహనీయుడు సుభాష్ పత్రిజీ జీవితం, సందేశం, సేవలను భావితరాలకు చేరవేసే ఈ సినిమా గొప్ప ప్రయత్నం.ఈ చిత్రాన్ని వీక్షించి, ప్రచారం చేసి, విజయవంతం చేయడం ద్వారా పత్రిజీ ఆశయాలకు మన వంతు సహకారం అందిద్దామన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి మురళి,దేవలయకమిటి చైర్మన్ కోటగిరి అశోక్, గ్రామస్తులు పోతరాజు శివరాజం,గుజ్జె గంగాధర్,మాలేపు శ్రీనివాస్, కోటగిరి అశోక్,అరె రమేష్,దేశట్టి రవి, పుప్పాల రాజేష్, దోనికెన శ్రీనివాస్,మాట్ల రవితేజ,రాధరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యతో ఎదిగిన రేవంత్ రెడ్డి, ప్రభుత్వ బడుల మూసివేతకు కుట్ర.




జనసైన్యం సిటి

పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం తీసుకొని వచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తివేస్తే ఉద్యమాలను ఉదృతం చేస్తాం. పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కోశాధికారి అంగిడికుమార్ అధ్యక్షతనఈ సందర్భంగా లిపి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా మాట్లాడుతూ........రాష్ట్రవ్యాప్తంగా 10,000 కోట్ల ఫీజు బకాయిలు విడదల చేయకపోవడం చేత ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం చేత పై చదువులకు వెళ్లగా మధ్యలోనే చదువును ఆపుతున్నారు ప్రభుత్వ బడులను 23 వేల నుండి 4, కుదిస్తానని మాట్లాడిన ముఖ్యమంత్రి గారి ప్రకటన ప్రజలను విద్యార్థులను ఆందోళనకు గురిచేసింది ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి గురుకుల పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులను మెరుగుపరిచేయాలని పిడిఎస్యు కరీంనగర్ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి లోకి మల్లేష్, నగర కార్యదర్శి మొగిలి శివ జిల్లా ఉపాధ్యక్షులువెల్దిరాజు , జిల్లా కోశాధికారి తాళ్లపల్లి అంజి, జిల్లా నాయకులు తాళ్లపల్లి విష్ణు, పిడిఎస్యు నాయకులు మిడిదొడ్డి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలను బైపాస్ రోడ్డుకు మళ్లించాలి

కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు కొడిమ్యాల గ్రామానికి చెందిన రాచకొండ చంద్రమోహన్ వినతిపత్రం సమర్పించారు.కొడిమ్యాల ప్రధాన రహదారిలో అంగడి బజార్ నుంచి బస్టాండ్ వరకు ఇటీవల లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మించిన నేపథ్యంలో, ఈ మార్గంలో భారీ వాహనాల రాకపోకలను నిలిపివేసి బైపాస్ రోడ్డు ద్వారా మళ్లించాలని వారు కోరారు.ప్రధాన రహదారిపై నిరంతరం భారీ వాహనాలు సంచరించడం వల్ల పాదచారులు, విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంగడి బజార్ నుంచి బస్టాండ్ వరకు అనేక దుకాణాలు, చిరు వ్యాపారులు ఉండటంతో భారీ వాహనాల వల్ల దుమ్ము, దూళి పెరిగి ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు.అంతేకాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా అధికంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.భారీ వాహనాల రాకపోకల కారణంగా కొద్దిరోజుల క్రితం నిర్మించిన సీసీ రోడ్డు దెబ్బతినే ప్రమాదం ఉందని బైపాస్ రోడ్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి, అంగడి బజార్-బస్టాండ్ ప్రాంతంలో భారీ వాహనాలు ప్రవేశించకుండా అడ్జస్టబుల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.ఈ అంశంపై సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం తక్షణమే స్పందించి ప్రజల భద్రతతో పాటు ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారిని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను కలిసిన టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు

జనసైన్యం సిటి




కరీంనగర్ జిల్లాలో నూతనంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ అక్విజిషన్) శ్రీమతి ఎల్. రాజేశ్వరి గారు మరియు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి గారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధికారులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. వారు తమ నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగుతూ జిల్లా అభివృద్ధికి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా పరిపాలనలో అధికారులు, ఉద్యోగులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరుతాయని అన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పరిపాలనా సంబంధిత సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించేలా సహకరించాలని అధికారులను కోరారు.

దీనికి స్పందించిన ఇరు అధికారులు, ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలించి, చట్టబద్ధమైన అంశాల్లో అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, మహిళా విభాగం జిల్లా చైర్‌పర్సన్ ఇరుమల్ల శారద, పట్టణ సంఘం అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, జిల్లా కార్యదర్శి శంకర్, నాయకులు లవకుమార్, కరుణాకర్, బోనాల రవి, రాజేశ్వరరావు, విజయపాల్ రెడ్డి, అంజయ్య, సత్యనారాయణ, మర్రి శ్రీనివాస్, శైలజ, జిల్లా, పట్టణ శాఖల నాయకులు, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని నూతన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.





సంపత్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ఉమాపతికి జన్మదిన శుభాకాంక్షలు

# సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా మెహందీ ఉత్సవం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ లోని స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE) లో శుక్రవారం రోజున గోరింటాకు వేడుకలు జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో వేడుకలలో పాల్గొని తమ స్నేహితులకు అందమైన మెహందీ డిజైన్లు, గోరింటాకు పెట్టి ఆనందించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ డా.పి ఫాతిమారెడ్డి మాట్లాడుతూ ఆషాడమాసంలో వర్షాలు పడి సూక్ష్మక్రిములు పెరిగి అంటురోగాలు రాకుండా గోరింటాకు ఉపయోగపడుతుందని రోగనిరోధక శక్తిని పెంచి రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందని గోరింటాకు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి పాటించాలని విద్యార్థులకు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రూ. 3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్



**జనసైన్యం సిటి**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి వద్ద ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3 కోట్లతో నిర్మించబోయే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు ..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు రూ. 3 కోట్ల నిధులతో బంధంపల్లి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ పనులు పరిశీలించిన సమయంలో చెరువు కట్ట వద్ద మరింత సుందరంగా ఉండేందుకు తీగల వంతెన కూడా నిర్మాణం చేపడతామని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించడం జరిగిందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యతగా చేపట్టాలని నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని గుత్తేదారునికి సూచించడం జరిగిందని పెద్దపల్లి ప్రజలకు రానున్న రోజుల్లోనే మినీ ట్యాంక్ బండ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక కౌన్సిలర్, సంబంధిత అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు పనులను పరిశీలించిన కలెక్టర్

**జనసైన్యం సిటి**



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, పాలు అందించి ఆకలి తీర్చే హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్.. జిల్లా కేంద్రంలోని ప్రధాన మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసే సెంట్రలైజ్డ్ కిచెన్ పనులను శుక్రవారం కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులకు, మార్కెట్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ షెడ్డు ఏర్పాటు పనులు చేసుకోవాలని ట్రస్ట్ డీజీఎం (ఆపరేషన్స్) రాముకు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ షర్మిల, మార్కెట్ చైర్మన్ ఆకుల నరసయ్య, మార్కెట్ సెక్రెటరీ సయ్యద్ హమీద్, అధికారులు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం




యాకయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కీర్తి నందన కు జన్మదిన శుభాకాంక్షలు



శోభారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు




## ఘనంగా ప్రారంభమైన దివ్యాంగ కళాకారిణి షేక్ నఫీస్ చిత్రకళా ప్రదర్శన

జనసైన్యం సిటి



శారీరక అంగవైకల్యంతో కదలలేని స్థితిలో ఉన్న కూడా తన చిత్రాల ద్వారా భావాలను అద్భుతంగా షేక్ నఫీస్ వ్యక్త పరిచిందని సీనియర్ జర్నలిస్ట్, గద్దర్ అవార్డు గ్రహీత డా. పొన్నం రవి చంద్ర అన్నారు. మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో సారంగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖాజా ఆఫ్రిది నేతృత్వంలో ఏర్పాటు చేసిన 'హార్ట్‌టేబుల్డ్' కళా ప్రదర్శనను ఆయన ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దివ్యాంగత అనేది ప్రతిభకు అడ్డంకి కాదని షేక్ నఫీస్ తన చిత్రాల ద్వారా నిరూపించిందని తెలిపారు. శరీరం సహకరించకపోయినా సంకల్పం ఉంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని ఆమె జీవితం చెబుతున్నదని కొనియాడారు. ఇలాంటి కళాకారులను సమాజం గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, కళాకారుడికి అందించే ప్రోత్సాహమే అతిపెద్ద పురస్కారమని అన్నారు. నఫీస్ వంటి ప్రతిభావంతులకు మరింత గుర్తింపు, అవకాశాలు లభించాలని కోరుకుంటున్నానని, ఆమె కళను ప్రపంచానికి పరిచయం చేసిన సారంగి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీనియర్ జర్నలిస్ట్ ఖాజా ఆఫ్రిదిని అభినందిస్తూ ఆయన సేవలను, నఫీజ్ కళని కొనియాడారు.

సినీ దర్శకుడు అక్షర కుమార్ మాట్లాడుతూ, నఫీస్ చిత్రాల్లో కనిపిస్తున్న భావవ్యక్తీకరణ, కళ పట్ల ఆమెకున్న అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. దివ్యాంగుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దివ్యాంగ కళాకారిణి షేక్ నఫీస్ "హార్ట్‌టేబుల్డ్" పేరిట జరుగుతున్నచిత్రకళా ప్రదర్శన జులై 17, 18 తేదీల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగుతుందని, కళాభిమానులు పాల్గొని విజయవంతం చేసి నఫీస్ ను ప్రోత్సహించాలని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటుడు సన్నీ పల్లె, జర్నలిస్తులు బత్తిని వినయ్ కుమార్ గౌడ్, మహేష్, యూనుస్ ఫర్హాన్, మానస, రఘు మాందాటి, కావాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శారీరక అవరోధాలను అధిగమించి కళను జీవన మార్గంగా ఎంచుకున్న నఫీస్ అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

# ఈ20: ప్రయోజనాలా? వినియోగదారులపై ప్రయోగమా?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

భారతదేశం ప్రపంచంలో అత్యధికంగా ముడి చమురును దిగుమతి చేసుకునే దేశాల్లో ఒకటి. ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం చమురు దిగుమతుల కోసం ఖర్చవుతోంది. ఈ భారాన్ని తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడం, చెరకు రైతులకు ప్రత్యామ్నాయ మార్కెట్ కల్పించడం, జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో ఇరవై శాతం ఇథనాల్ కలిపిన ఈ20 ఇంధనాన్ని వేగంగా అమలు చేస్తోంది.ఈ విధానం వెనుక ఉన్న లక్ష్యాలు సానుకూలంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ, అమలు విధానం, వినియోగదారుల హక్కులు, పాత వాహనాలకు రిపేర్లు, ధరల పారదర్శకత వంటి అంశాలపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానం ఎంత గొప్ప లక్ష్యంతో వచ్చినా, అది ప్రజల జీవితాలపై చూపే ప్రభావమే తుది ప్రమాణం అవుతుంది.

ఇథనాల్ అనేది చెరకు, మొక్కజొన్న, బ్రోకెన్ రైస్ (నూకలు), ఇతర వ్యవసాయ ముడి పదార్థాల నుంచి తయారయ్యే జీవ ఇంధనం. దీనిని పెట్రోల్‌తో కలపడం వల్ల ముడి చమురు దిగుమతులు తగ్గుతాయని, రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చని ప్రభుత్వం చెబుతోంది. భారత ప్రభుత్వం 2025 నాటికి ఇరవై శాతం ఇథనాల్ మిశ్రమ లక్ష్యాన్ని ముందుగానే చేరుకున్నట్లు ప్రకటించింది. అధికారిక గణాంకాల ప్రకారం, గత కొన్నేళ్లలో ఇథనాల్ మిశ్రమం గణనీయంగా పెరగడంతో వేల కోట్ల రూపాయల విలువైన ముడి చమురు దిగుమతులను తగ్గించగలిగామని, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని ప్రభుత్వం పేర్కొంది. రైతులకు కూడా వేల కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని అధికారిక సమాచారం చెబుతోంది.

అయితే ప్రజా విధానాన్ని (పబ్లిక్ పాలసీ) కేవలం ప్రభుత్వ గణాంకాలతో మాత్రమే అంచనా వేయడం సరిపోదు. ఆ విధానం వల్ల వినియోగదారునికి కలిగే ప్రత్యక్ష ప్రయోజనం ఏమిటి? అతని ఖర్చు తగ్గిందా? వాహనం పనితీరు మెరుగుపడిందా? లేక అదనపు భారం పడిందా? అనే ప్రశ్నలకు కూడా సమాధానం ఉండాలి.

శాస్త్రీయంగా పరిశీలిస్తే ఇథనాల్‌లోని శక్తి సాంద్రత పెట్రోల్ కంటే తక్కువ. ఒక లీటర్ ఇథనాల్‌లో లభించే శక్తి, ఒక లీటర్ పెట్రోల్‌తో పోలిస్తే దాదాపు ముప్పై నుంచి ముప్పై ఐదు శాతం వరకు తక్కువగా ఉంటుంది. అందువల్ల అదే దూరం ప్రయాణించడానికి కొంత ఎక్కువ ఇంధనం అవసరమయ్యే అవకాశం ఉంది. ఆధునిక ఈ20 అనుకూల ఇంజిన్లు ఈ తేడాను కొంతవరకు సర్దుబాటు చేయగలిగినా, పాత వాహనాల్లో మైలేజ్ తగ్గే అవకాశం ఉందని అనేక ఆటోమొబైల్ ఇంజినీర్లు, సాంకేతిక నివేదికలు పేర్కొన్నాయి. అందుకే ఇంధనం ధరను మాత్రమే కాకుండా, ఒక కిలోమీటర్ ప్రయాణానికి అయ్యే మొత్తం ఖర్చును కూడా లెక్కలోకి తీసుకుని పరిశీలించాలి.

ఇథనాల్‌కు మరో ప్రత్యేక లక్షణం ఉంది. ఇది నీటిని సులభంగా ఆకర్షిస్తుంది. అలాగే కొన్ని రబ్బరు, ప్లాస్టిక్, పాలిమర్ పదార్థాలపై దీర్ఘకాలంలో ప్రభావం చూపే అవకాశం ఉందని పలు సాంకేతిక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అందుకే పాత తరహా ఫ్యూయల్ పైపులు, గ్యాస్కెట్లు, సీల్స్, ఇంధన పంపులు, కార్బ్యురేటర్ వ్యవస్థలు ఉన్న వాహనాల్లో జాగ్రత్త అవసరమని తయారీ సంస్థలు కూడా గతంలో సూచించాయి. ప్రతి ఇంజిన్ దెబ్బతినడానికి కారణం ఈ20 మాత్రమే అని చెప్పడం శాస్త్రీయంగా సరైంది కాకపోవచ్చు. అయితే, పూర్తిగా ఈ20కు అనుకూలంగా రూపొందించని వాహనాల్లో సమస్యల అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేం. ఈ అంశంపై స్వతంత్ర, దీర్ఘకాలిక పరిశోధనలు అవసరం.

ఇప్పటికీ భారత రహదారులపై కోట్లాది పాత ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలు నడుస్తున్నాయి. వీటిలో చాలావరకు ఈ20 అందుబాటులోకి రావడానికి చాలా సంవత్సరాల ముందే తయారయ్యాయి. కొత్త వాహనాలను ఈ20కు అనుకూలంగా తయారు చేయడం ఒక విషయం; ఇప్పటికే ప్రజలు కొనుగోలు చేసి ఉపయోగిస్తున్న వాహనాల పరిస్థితి మరో విషయం. ఒక విధానాన్ని అమలు చేయడానికి ముందు, ఆ విధానం వల్ల అత్యధికంగా ప్రభావితమయ్యే వర్గం ప్రయోజనాలను కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యత.

ఇక్కడే వినియోగదారుల హక్కుల ప్రశ్న ముందుకు వస్తుంది. ఒకవేళ ఈ20 వల్ల పాత వాహనాల్లో మైలేజ్ తగ్గిందని లేదా నిర్వహణ ఖర్చులు పెరిగాయని వినియోగదారులు చెబితే, వాటిని "అపోహలు" అంటూ కొట్టిపారేయకుండా శాస్త్రీయంగా పరిశీలించాలి. దేశవ్యాప్తంగా స్వతంత్ర విశ్వవిద్యాలయాలు, ఆటోమొబైల్ పరిశోధనా సంస్థలు, వినియోగదారుల సంఘాలు కలిసి దీర్ఘకాలిక పరీక్షలు




నిర్వహించి వాటి ఫలితాలను ప్రజలకు వెల్లడించాలి. ప్రజల అనుభవాలు శాస్త్రీయ పరిశోధనకు ఆరంభ బిందువుగా ఉండాలి; ప్రత్యామ్నాయంగా కాదు.

మరో ముఖ్యమైన ప్రశ్న ధరల విధానానికి సంబంధించినది. ఈ20లో ఐదో వంతు ఇథనాల్ ఉంటుంది. ఇథనాల్ ఉత్పత్తి వ్యయం, పన్నుల నిర్మాణం, కొనుగోలు విధానం, రవాణా ఖర్చులు వంటి అంశాలు పెట్రోల్‌కు భిన్నంగా ఉంటాయి. అలాంటప్పుడు వినియోగదారులు కొనుగోలు చేస్తున్న ఇంధనంలో ఇరవై శాతం ఇథనాల్ ఉన్నప్పటికీ, దాని ధర నిర్ణయం ఎలా జరుగుతోంది? వినియోగదారునికి ఆర్థిక ప్రయోజనం ఎంత? మైలేజ్ తగ్గితే మొత్తం ప్రయాణ వ్యయం ఎంత పెరుగుతుంది? అనే వివరాలను ప్రభుత్వం, చమురు మార్కెటింగ్ సంస్థలు పూర్తిగా పారదర్శకంగా వెల్లడించాలి. వినియోగదారుని దృష్టిలో ముఖ్యమైనది లీటర్ ధర కాదు; ఒక కిలోమీటర్ ప్రయాణానికి అయ్యే ఖర్చు.

ఈ నేపథ్యంలో ఒక ముఖ్యమైన విధాన చర్చ అవసరం. వినియోగదారులకు ఎంపిక హక్కు ఎందుకు ఇవ్వకూడదు? ప్రతి పెట్రోల్ బంకులో కనీసం రెండు రకాల ఇంధనాలు అందుబాటులో ఉంచాలి. సాధారణ పెట్రోల్ (ఈ 0 లేదా చాలా తక్కువ ఇథనాల్ మిశ్రమం) మరియు ఈ20---అందుబాటులో ఉంచితే, తమ వాహనం అనుకూలతను బట్టి వినియోగదారుడే నిర్ణయం తీసుకోగలడు. కొత్త వాహనం ఉన్నవాడు ఈ20 ఎంచుకోవచ్చు. పాత వాహనం ఉన్నవాడు సాధారణ పెట్రోల్ ఎంచుకోవచ్చు. ఇదే నిజమైన మార్కెట్ స్వేచ్ఛ, ఇదే వినియోగదారుని గౌరవించే విధానం. ప్రపంచ అనుభవం కూడా ఇదే పాఠం చెబుతోంది. బ్రెజిల్‌లో అధిక ఇథనాల్ మిశ్రమాలు విజయవంతం కావడానికి ప్రధాన కారణం అక్కడ ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం. వినియోగదారునికి ఇంధన ఎంపిక ఉంది. అమెరికాలో కూడా ఇథనాల్ మిశ్రమాల స్థాయిని బట్టి వాహన అనుకూలతను స్పష్టంగా తెలియజేస్తారు. అంటే ముందుగా సాంకేతిక సిద్ధత, తర్వాత విధాన అమలు అనే సూత్రాన్ని అనుసరించారు.

పర్యావరణ ప్రయోజనాల విషయానికి వస్తే కూడా సమగ్ర దృష్టి అవసరం. వాహనం నుంచి వచ్చే కొన్ని కాలుష్య వాయువులు తగ్గినా, ఇథనాల్ ఉత్పత్తికి అవసరమైన చెరకు సాగు, నీటి వినియోగం, ఎరువులు, విద్యుత్ వినియోగం, రవాణా వంటి మొత్తం జీవిత చక్రాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు నికర పర్యావరణ లాభం ఎంత అన్నది నిరంతరం సమీక్షించాల్సిన అంశం. ముఖ్యంగా చెరకు అత్యధిక నీరు అవసరమయ్యే పంట కావడంతో నీటి కొరత ఉన్న రాష్ట్రాల్లో దీర్ఘకాలిక ప్రభావాలను నిర్లక్ష్యం చేయలేం.

ఇటీవలి కాలంలో సామాజిక మాధ్యమాలు, కొన్ని వార్తా కథనాల్లో ఈ20 కారణంగా పాత వాహనాల్లో సమస్యలు వచ్చాయని అనేక మంది వినియోగదారులు తమ అనుభవాలను పంచుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తిగత అనుభవాలు మాత్రమే ఆధారంగా విధానాన్ని పూర్తిగా తప్పు అని చెప్పడం సరైంది కాదు. అదే సమయంలో, వేలాది మంది ఒకే రకమైన సమస్యలను ప్రస్తావిస్తుంటే, వాటిని శాస్త్రీయంగా పరిశీలించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల అనుభవాలను వినకుండా, కేవలం అధికారిక ప్రకటనలతో ముందుకు వెళ్లడం ప్రజాస్వామ్యానికి అనుకూలం కాదు.

ఒకవేళ భవిష్యత్తులో స్వతంత్ర పరిశోధనలు ఈ20 కారణంగా నిర్దిష్ట వర్గం వాహనాల్లో మైలేజ్ తగ్గడం లేదా విడిభాగాల నష్టం పెరగడం నిర్ధారిస్తే, వినియోగదారుల రక్షణ కోసం ప్రత్యేక పరిహార విధానం, పొడిగించిన వారంటీ, సాంకేతిక అప్‌గ్రేడ్ పథకాలు, తక్కువ ధరకు అవసరమైన విడిభాగాల అందుబాటు వంటి చర్యలను ప్రభుత్వం, వాహన తయారీ సంస్థలు, చమురు కంపెనీలు కలిసి పరిశీలించాలి. ప్రజా విధానం వల్ల నష్టం జరిగితే, ఆ భారం పూర్తిగా పౌరులపై మోపడం న్యాయసమ్మతం కాదు.

ప్రజాస్వామ్యంలో విమర్శ శత్రుత్వం కాదు; విధాన సవరణకు అవకాశం. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుందంటే అది శాశ్వత సత్యంగా మారదు. కొత్త శాస్త్రీయ ఆధారాలు, వినియోగదారుల అనుభవాలు, నిపుణుల అభిప్రాయాలు వెలుగులోకి వస్తే విధానాన్ని పునఃసమీక్షించడం బలహీనత కాదు; పరిపక్వత. ఈ20 విధానాన్ని కూడా అదే దృష్టితో చూడాలి.

భారతదేశానికి ఇంధన భద్రత అవసరం. రైతుల ఆదాయం పెరగాలి. కాలుష్యం తగ్గాలి. అయితే ఈ మూడు లక్ష్యాల సాధన వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయి జరగకూడదు. శాస్త్రీయ ఆధారాలు, పారదర్శక ధరల విధానం, వాహన అనుకూలతపై స్పష్టమైన సమాచారం, వినియోగదారునికి ఎంపిక హక్కు, అవసరమైతే స్వతంత్ర సమీక్ష, పరిహార వ్యవస్థ---ఇవన్నీ కలిసినప్పుడే ఈ20 విధానం నిజంగా ప్రజల మద్దతు పొందుతుంది.

దేశ ప్రయోజనం పేరుతో తీసుకునే ప్రతి నిర్ణయం చివరికి దేశ ప్రజలకే ప్రయోజనం చేకూర్చాలి. వినియోగదారుడికి ఎంపిక లేకుండా, సందేహాలకు సమాధానం లేకుండా, శాస్త్రీయ చర్చకు అవకాశం ఇవ్వకుండా ఏ విధానాన్నీ ముందుకు తీసుకెళ్లడం కంటే, ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ దశలవారీగా అమలు చేయడం ఉత్తమ ప్రజాస్వామ్య పద్ధతి. మంచి పాలన అంటే నిర్ణయం తీసుకోవడం మాత్రమే కాదు; అవసరమైతే ప్రజల మాట విని దాన్ని సవరించడం కూడా.



## కమలాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

# చరిత్రల కోట బోనాల తోట గోల్కొండ



కాకతీయుల మట్టికోట
పునాదుల సాక్షిగా
గొల్ల కొండ కొండలపై
వెలిసిన దీపాల కాంతిగా
వెయ్యేళ్ళ చరిత్రకు
నిలువెత్తు రూపం
మన గోల్కొండ బోనాల
భక్తి భావదీపం
గొర్రెల కాపరికి దొరికిన
జనగాంబిక రూపం
రాజులు మొక్కిన అమ్మవారి
దివ్య ప్రతాపం
ప్రతాపరుద్రుని కాలాన
మొదలైన ఆచారం
తరతరాల సంస్కృతికి
ఇదే తొలి ద్వారం
కుతుబ్ షాహీల పాలనలో
తానిషా కాలం
నగరాన్ని చుట్టుముట్టిన
ప్లేగు వ్యాధి శోకం
అక్కన్న మాదన్నల
భక్తిశ్రద్ధల పూజలు
అమ్మ దయతో తొలగిన
ప్రజల కష్టాల గాధలు
మత సామరస్యానికి
వేదికైన ఈ కోట
సుల్తానులే పట్టు వస్త్రాలు
సమర్పించిన బాట
గంగా జమున తెహజీభ్ కు
నిదర్శనమై నిలిచే
చరిత్ర పుటలలో
ఈ బోనాల వైభవం వెలిగే
నేటికి చెదరని ఆనాటి
ఆనవాయితీ
తెలంగాణ సంస్కృతికి
ఇదే అసలైన ఖ్యాతి
అధికారిక గౌరవంతో
సాగే ప్రధమ బోనం
గోల్కొండ కోట సాక్షిగా
తరతరాల వైభవం
బోనాలు ఒక పండుగగా
కాక తరాల ఆత్మగౌరవానికి
అచంచలమైన భక్తి విశ్వాసాలకు
సజీవ సాక్ష్యంగా నిలిచే
గోల్కొండ బోనాల వైభవాన్ని
మన సంస్కృతిగా గుండెల్లో
దాచుకుంధాం భావితరాలకు
అందిస్తూ బోనాల స్ఫూర్తిని
ప్రపంచానికి ఘనంగా చాటుదాం.



నేదునూరి కనకయ్య

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదు



**జనసైన్యం సిటి**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ గత పన్నేండేళ్లలో రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదని పేర్కొన్నారు. పల్లె ప్రక్రుతి వనాలు, రైతు భరోసా కేంద్రాలు, స్మశానవాటికలుసహా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనేనని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా తెలంగాణలోని గ్రామాల్లో దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. రూ.వేల కోట్లతో రోడ్లు నిర్మించినట్లు వివరించారు. సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గంభీరావుపేటలోని పొన్నాలపల్లిలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) కింద కేంద్రం 20 లక్షలు, స్పెషల్ డెవలెప్ మెంట్ ఫండ్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 5 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, స్థానిక బీజేపీ నాయకులు, అధికారులతో కలిసి నూతన పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలు బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈరోజు సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణమే కాదు, గ్రామాల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే ప్రియతమ ప్రధాని మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులవల్లేనని మీకు తెలుసా? కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా ఎన్ని నిధులు కేటాయించిందో చెప్పగలదా? లేదు. ఎందుకంటే నయాపైసా ఇయ్యలేదు. మీ గ్రామంలో వేసిన సీసీ రోడ్డు, చెరువు పూడికతీత, అంగన్‌వాడీ భవనం, శ్మశానవాటిక, తాగునీటి పైప్‌లైన్, రోడ్డు... వీటన్నింటికీ పైసలిచ్చింది మోదీ ప్రభుత్వమే. గత 12 ఏళ్లలో తెలంగాణలోని గ్రామాల అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 40 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి గ్రామాల్లో చెరువులను పునరుద్ధరించినం. సీసీ రోడ్లు వేసినం. శ్మశానవాటికలు నిర్మించినం.లక్షలాది పేద కుటుంబాలకు ఉపాధి కల్పించినం. ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దాదాపు 5 వేల కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారులను నిర్మించినం. సీఆర్ఐఎఫ్ ద్వారా దాదాపు 6 వేల కోట్లతో గ్రామాలు, మండలాలు, పట్టణాల మీదుగా రోడ్లు నిర్మిస్తున్నం. జల్ జీవన్ మిషన్ ద్వారా దాదాపు 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రతి ఇంటికి నల్లా ద్వారా తాగునీరు అందిస్తున్నం. ఇవి గాకుండా మరెన్నో పథకాల ద్వారా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రజలకు సౌకర్యాలను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు క్రుషి చేస్తున్నం.నేను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నా.... గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్రం ఎన్ని నిధులిచ్చిందో లెక్కా పత్రంతోసహా వివరించేందుకు మేం సిద్దం. మరి రాష్ట్ర ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ప్రత్యేకంగా ఎన్ని నిధులు ఖర్చు చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలి. బాధాకరమేందంటే కేంద్రం గ్రామాల అభివృద్ధికి పైసలిస్తుంటే... వాటిని సిబ్బంది జీతభత్యాలు, శానిటేషన్ ఖర్చులకు డైవర్ట్ చేస్తున్నారు. పంచాయతీ సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉంది. అంతెందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయించడానికి కూడా డబ్బులివ్వడం లేదంటే ఆలోచించండి. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుపడుతుందని నమ్మి గ్రామాలకు పెద్ద ఎత్తున మోదీ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుతున్నా.

# సిరిసిల్లలో కార్గిల్ చెరువు పునరుద్ధరణ పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన



**జనసైన్యం సిటి**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సర్పంచులను బెదిరించి, ఒత్తిడి తెస్తోందన్నారు. "అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను కరెంట్ బిల్లులు, జీతాలకు ఎట్లా మళ్లిస్తారు? ఇది నిబంధనలకు విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే కేంద్రానికి లేఖ రాయాల్సి ఉంటుంది. అవసరమైతే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తాం"అని చెప్పారు. గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లులు, సిబ్బంది జీత భత్యాలకు కూడా నిధులివ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా? అని మండిపడ్డారు.

సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సిరిసిల్ల పట్టణంలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, పలువురు ఉన్నతాధికారులు మంత్రికి స్వాగతం పలికారు. ఆయా అధికారులతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, స్థానిక బీజేపీ నేతలతో కలిసి అమ్రుత్ 2 స్కీం కింద రూ.105 కోట్ల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పక్కనే ఉన్న కార్గిల్ యుద్ద శకటాన్ని సందర్శించారు. కార్గిల్ యుద్దంలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. జై జవాన్, జై కిసాన్ అంటూ నినదించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....

అమ్రుత్ 2 స్కీం కింద రూ.1.32 కోట్లతో కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులు చేపట్టి ఈ చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం. మురుగునీరు రాకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటాం. దీంతోపాటు సిరిసిల్ల పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణంలో ఈ చెరువును సందర్శించేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో చర్యలు తప్పవని చెప్పాం. అమ్రుత్ కింద కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా గడువులోగా పనులు చేయడం లేదు. దీనివల్ల నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదముంది. ఇదే విషయాన్ని కాంట్రాక్టర్ కు చెప్పిన. ఏదో ఒక రాజకీయ నాయకుడిని పట్టుకోవడం, రాష్ట్రమంతా కాంట్రాక్ట్ పని తీసుకోవడం, సరిగా పనులు చేయకుండా నాణ్యత లేకుండా ఇబ్బంది పెట్టడం కొంతమందికి అలవాటుగా మారింది. ఎక్కడా పూర్తి స్థాయిలో పనులు చేయడం లేదు. ఇతర కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వకుండా సిండికేట్ లా మారి ఇబ్బందులు పెడుతున్నారు. ఇకపై అట్లా జరగకుండా చూస్తున్నాం.నిజానికి అమ్రుత్ స్కీంను గొప్ప ఆశయంతో ప్రధానమంత్రి మోదీగారు ప్రవేశపెట్టారు. పట్టణాల్లో ప్రతి ఇంటికి నూటికి నూరు శాతం నల్లా కనెక్షన్ అందించడంతోపాటు మురుగునీటి(సీవరేజ్) సౌకర్యం కల్పించడం, పట్టణాలను వాటర్ సెక్యూర్ సిటీస్ గా తీర్చిదిద్దాలనే గొప్ప లక్ష్యంతో మోదీగారు 2015లో అమృత్ (ూవీ=ఖ -- చ్ఖుశ్రీ వీఅంంఅశీఅ టశీతీ =వయబజవఅఫ్‌అశీఅ ఖఅ ఖతీఝఅ ఎతీఝఅంటశీతీఎ్‌అశీఅ) పథకాన్ని ప్రారంభించారు. అమృత్ 1 మిషన్ కింద రూ.77 వేల 640 కోట్ల వ్యయం అంచనా వేస్తే కేంద్రం 35 వేల 990 కోట్లు కేటాయించింది. 2021 నాటికి అమృత్ 1 స్కీం పూర్తయ్యింది. ఆ తరువాత 2021 అక్టోబర్ లో అమృత్ 2 స్కీం పేరుతో 2 లక్షల 99 వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తే, అందులో కేంద్రం తన వాటాగా 76 వేల 760 కోట్లు కేటాయించింది.

తెలంగాణ విషయానికొస్తే... అమృత్ 1 కింద 1660 కోట్లు, అమృత్ 2 కింద 3వేల 429 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే...కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు సిరిసిల్ల, వేములవాడ, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలు అమ్రుత్ పథకం కింద దాదాపు 400 కోట్ల రూపాయలను కేటాయించింది. అందులో ఈ సిరిసిల్ల మున్సిపాలిటీకి 105 కోట్ల 57 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నాం.కేంద్రం పెద్ద ఎత్తున తెలంగాణకు నిధులిస్తోంది. 12 ఏళ్లలో 13 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. అయినా కేంద్రం ఏమిచ్చింది? తెలంగాణకు అన్యాయం చేస్తుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలాడుతున్నరు. అసలు తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే కేంద్రం ఇస్తున్న నిధులే కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా నయాపైసా కూడా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఇవ్వడం లేదు. సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నయాపైసా ఇయ్యలేదు. మోదీ ప్రభుత్వం వివిధ స్కీంల కింద నిధులు ఖర్చు చేస్తున్నాం. బాధాకరమైన విషయం ఏందంటే... అమ్రుత్ స్కీం కింద కేంద్రం నిధులిస్తున్నాం. ఇదే విధంగా గ్రామాల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులిస్తే...వాటిని అభివృద్ధి పనులకు కాకుండా కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాల కోసం ఖర్చు చేస్తూ నిధులను డైవర్ట్ చేస్తున్నారు. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా. కేంద్రం ఏ ఉద్దేశంతో నిధులిస్తుందో... ఆ లక్ష్యానికే ఉపయోగించాలి. లేనిపక్షంలో ఆ నిధులను దారి మళ్లిస్తే మాత్రం ఊరుకునేది లేదు. ప్రభుత్వం తీరు మారకుండా కేంద్రానికి లేఖ రాస్తే నిధులు ఆగిపోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నా. అదే సమయంలో కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తాం. సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పైసలియ్యకపోతే ఎట్లా? కేంద్రం నిధులను దారి మళ్లించడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. సర్పంచులను బెదిరించి సిబ్బంది జీతాలకు కేంద్ర నిధులను ఎట్లా ఖర్చు చేస్తారు? ఇకనైనా తీరు మార్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.

# సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా ప్రజానీకం రోగాల బారిన పడుతుండ్రు ఎందుకు?



వడ్డేపల్లి మల్లేశం

**సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా అభివృద్ధి ఆకాశాన్ని అంటినా ప్రజానీకం రోగాల బారిన పడుతుండ్రు ఎందుకు? ఆధునికత ముసుగులో విష, కలుషిత ఆ హారాన్ని తీసుకుంటు,వింత పోకడతో, వికృత జీవన శైలిని విడ్డూ రంగా మార్చుకున్నందుకు ...**

ఖ శీడాశీతరాల మర్మాన్ని అన్వేషించినా, భయంకరమైన రోగాలకు చికిత్సలను మందులను ఆవిష్కరించినా, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాస్త్రీయ పద్ధతులు పరిష్కారాలను శాస్త్రవేత్తలు కనిపెడుతున్నా, సృష్టికి ప్రతి సృష్టి చేయగలిగే స్థాయికి ఎదిగినా మనిషి అనేక రోగాల బారిన పడుతూ రోగగ్రస్తులు కాని వారు ఈ దేశంలో ప్రపంచంలో లేరు అంటే అతిశయోక్తి కాని పరిస్థితులు ఉన్నప్పుడు ఎందుకు రోగాలను ఎదురుకోలేకపోతున్నాము? రుగ్మతల నివారణ నిర్మూలన ఎందుకు సాధ్యం కావడం లేదు?.ఈ పరిస్థితి మనిషి ఆలోచన, వివేచన హేతుబద్ధతకు సవాలుగా నిలిచింది. అయినా వైద్యులు వైద్యం చేస్తూనే ఉన్నారు. రో గాలు పెరుగుతూనే ఉన్నాయి, మందుల షాపులు వేలు లక్షల్లో ప్రారంభమవుతూనే ఉన్నాయి కానీ రోగాలను నిర్మూలించడం రోగాల బారిన పడకుండా మనిషిని కాపాడే ప్రయత్నం మాత్రం జరగడం లేదు. పరిశోధనలు మందుల కోసమేనా? చికిత్సలను కనిపెట్టడానికేనా? రోగాలు రాకుండా అడ్డుకట్ట వేయడానికి కాదా? అనే సందేహాలు సామాన్యుల నుండీ అసామాన్యులను కూడా వేధిస్తున్నప్పటికీ ఆ పరిధిని దాటి బయటికి రాలేకపోతున్నాము.

"" సాధారణ ప్రజానీకం ఆలోచించడం లేదు, వైద్యులు మేధావులు నిపుణులు, పరిశోధకులు కూడా అడ్డుకట్ట వేయడానికి గల అవకాశాలను వెతికే క్రమంలో ముందుకు వెళ్లడం లేదు. సాధించిన దానితో తృప్తిని పొంది అదే విజయం అనుకొనుటే పొరపాటు అన్న సినిమా గీతంలోని వాస్తవాన్ని పరిశోధకులు మేధావులు శాస్త్రవేత్తలు ఇప్పటికైనా గుర్తించవలసిన అవసరం ఉంది. ప్రకృతిలో ముఖ్యంగా ఆయుర్వేద హోమియో యునాని వైద్య విధానాలలో ఉన్నటువంటి అవకాశాలను ప్రజలకు పరిచయం చేయడం కూడా ప్రస్తుతం ప్రభుత్వాలు, మేధావులు, బుద్ధి జీవుల పైన ఉన్న ప్రధాన బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉంది. "" తద్వారా అల్లోపతి వైద్యం పైన పడుతున్న భారాన్ని తగ్గించడమే కాకుండా నిర్మూలనకు సాధ్యం కాని భయంకరమైన రోగాలను కూడా ఈ సహజ పద్ధతుల్లో చౌకగా ఇంటి దగ్గరే తగ్గించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఆరాటం పోరాటానికి అవరోధం కల్పిస్తున్నటువంటి కొన్ని సామాజిక పరిస్థితులను అంచనా వేసి వాటిని వ్యతిరేకించి అడ్డుకట్ట వేయగలిగితే మరిన్ని రోగాలను తగ్గించడానికి ఆస్కారం ఉంటుంది .జీవనశైలిని మార్చుకోలేక, ఆకర్షణ పరమైన పద్ధతుల్లో జీవితాన్ని కొనసాగించడం, నాలుక రుచులను కోరుకోవడం, ఈ నేపథ్యంలోనే కల్తీకి బానిసలు కావడం, మద్యం మత్తులో ఇవేవీ గుర్తించకపోవడం వంటి అనేక అవరోధాలు అశాస్త్రీయ విధానాలు ఆటంకాలు కూడా మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ అనేక కుటుంబాలను వీధిపాలు చేస్తున్న మాట వాస్తవం కాదా? ఒక్కసారి ఆలోచించడం లేదు ఎందుకు?

## నిత్యం ఎదుర్కొంటున్న కొన్ని సంఘటనలు

వ్యాపారంలో కల్తీ శాతం గణనీయంగా పెరిగింది. కారము, పసుపు, నూనె, పిండి పదార్థాలు, వంటకాలు, అల్లం ఎల్లిగడ్డ పేస్టు వంటివి సర్వం కల్తీ తో పాటు కాలం తీరిన వస్తువులను వాడుతున్నటువంటి అనేక సంస్థలను చూసి చూడనట్టు ప్రభుత్వాలు వ్యవహరిస్తుంటే ఆ పదార్థాలను ప్రజలు తింటే మృత్యువాత పడకుండా ఏమవుతారు? మరొకవైపు హానికారక పదార్థాలను వాడుతున్నటువంటి అనేక తినుబండారాలు ప్రతిరోజు దర్శనమిస్తుంటే పిల్లలతో పాటు పెద్దలు కూడా ఆ భ్రమల నుండి బయటపడలేక తింటూ ఉంటే రోగాలు పెరగవా? పిజ్జాలు, బర్గర్లు,స్వీట్లు, నిల్వ ఉన్న పదార్థాలు, ఉప్పుతో నిలువ చేసినటువంటి ఆహార పదార్థాల తయారీ తంతు చాటుమాటుగా రహస్యంగా ఆ కార్యకలాపాలను కొనసాగించే ముఠాలు ప్రజల ఆరోగ్యంతో మాకేంటి? కావలసింది లాభం అనే ఆపేక్షతో సంస్థలను నిర్వహిస్తుంటే చూసిన అధికారులు దాడుల పేరుతో నమ్మించే ప్రయత్నం చేయడమే తప్ప చర్యలు తీసుకున్నది లేదు. వాటిని నిర్మూలించిన దాఖలా అంతకు లేదు. ఇన్ని రకాల తప్పటడుగులను టీవీ ప్రసారాలు పత్రికల్లో నిత్యం గమనిస్తున్నప్పటికీ సామాన్య ప్రజలు, తల్లిదండ్రులు, పెద్దలు, పిల్లలు, విద్యావంతులు కూడా ప్రశ్నించడం పక్కన పెడితే వీటిలోని హానికారక పదార్థాలతో రోగాల బారిన పడతామనే సోయి లేకపోవడం నిజంగా విచారకరం. " తల్లిదండ్రులు తింటున్నారు- పిల్లలకు తినిపిస్తున్నారు- ఇదే గౌరవంగా గారాబంగా



భ్రమ పడుతున్నారు- ఆ భ్రమలోనే రోగాల బారిన పడి శిథిలమైపోయి ఈ దేశం మానవ వనరులను కోల్పోతుంది "".ప్రస్తుతం వాడు కలో ఉన్నదంతా విష పదార్థంతో కూడుకున్న నూనెలు అయితే జంతువుల ఎముకల నుండి నూనె తయారు చేస్తున్నటువంటి రహస్య ప్రదేశాలను మీడియా ప్రసారం చేసినప్పటికీ ఆ రకంగా తయారవుతున్న నూనె ప్రజల మధ్యన అమ్ముడు అవుతూనే ఉన్నది. ఆక్షేపించిన వాళ్లు, ప్రశ్నించిన వాళ్లు, నిరోధించిన వాళ్లు మాత్రం కనపడడం లేదు. కమ్మటి రుచులు, కరకరలాడే ఆకారంతో ఉన్న అన్ని ఆహార పదార్థాలను నమ్మకంగా స్వీకరిస్తే ఆ కల్తీ చేసే పనిని చట్టం తన పనిని తాను చేసుకుపోతుంది అన్న చందం లాగా దూర్మార్గ వ్యవస్థ కొనసాగుతూనే ఉంటుంది.

## నివారణ చర్యలు బలంగా ఉండాలి

""ఇన్ని రకాల ఆకృత్యాలు అరాచకాలు ప్రజలకు ప్రభుత్వాలకు తెలిసినప్పటికీ నిత్యజీవితంలో ప్రజల మధ్యన ప్రసారమవుతున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు ప్రజలు ఆహార పదార్థాలను తినడం మానడం లేదు .ఇది ఎక్కడి నాగరికతనో ఇదేమి సంస్కారమో అర్థం కాని దుస్థితిలో ఇవాళ భారతదేశశీ, ప్రపంచం ముద్దాయిగా నిలబడి0ది. ఈ అవరోధాల దాటే క్రమంలో నేర్చుకున్న చదువు యువతకు, విద్యార్థులకు, అధ్యాపకులకు, మేధావులకు, శాస్త్రవేత్తలు, పరిశోధకులకు ఎవరికి ఉపయోగపడడం లేదంటే ఈ చదువు ఎందుకు? ఎవరి కోసం? ఎవరి ప్రాణాలు తీయడానికి? ఇప్పటికైనా ప్రతి చోటా చర్చ జరిగి తప్పిదాలను ప్రశ్నించాలి. దృష్టికి వస్తే బహిర్గతం చేసి ప్రజా క్షేత్రంలో నిలదీయాలి. " అయితే గమ్మత్ ఏమిటంటే చట్టబద్ధంగా అమ్ము డ వుతున్న వంట నూనెల్లో అసలు నూనె శాతం నామ మాత్రమని వైద్యులు ఏనాడో చెబితే ఆ విషయాన్ని పాలకులు ఇంతవరకు పట్టించుకోలేదంటే మనం చట్టబద్ధంగానే కల్తీని ఆహ్వానిశీచినట్లే కదా! ఇన్ని రకాల తప్పుడు పనులకు ప్రతినిత్యం సమయశీ కేటాయిస్తూ ఉంటే మన ఆరోగ్యాలు చెదలు పట్టకుండా ఉంటాయా? ఆలోచన బలంగా ఉన్నప్పుడు, కార్యకారణ సంబంధాన్ని అన్వేషించినప్పుడు, మూలాలను వెతికినప్పుడు, నివారణ ఉపాయాలను కనిపెట్టినప్పుడు సమస్య పరిష్కారం కాకుండా ఉండదు కదా!



కానీ కల్తీ సమస్యతో పాటు అనారోగ్యాల బారిన పడకుండా అన్వేషించే ప్రధాన డిమాండ్ సవాలు గా, సమాజానికి గుదిబశీడగ మారింది. ఇప్పుడిప్పుడు పత్రికల్లో యూట్యూబ్లో ఆయుర్వేద నిపుణులు హోమియో యునాని వైద్య పరిశోధకులు మరికొంతమంది అలోపతికి వైద్యులు కూడా రోగాల బారిన పడకుండా ఉండడానికి ఉపాయాలను నివారణ మార్గాలను అందుబాటులో ఉన్నటువంటి అవకాశాలను వినియోగించే ప్రయత్నాన్ని ముమ్మరంగా ఆచరించమని హెచ్చరిస్తున్నారు. ఆహార పదార్థాల కల్తీ అధికారులు యాజమాన్యాలతో కుమ్మక్కు కావడం, ప్రభుత్వం దృష్టికి రాకుండా ఉండడం, పాలకులు చూసి చూడనట్టు వ్యవహరించడం, నాగరికత ముసుగులో ప్రజలు తినడానికి ఎగబడడం కొనసాగినంత కాలం రోగాలను కట్టడి చేయడం ఏ వైద్య సిబ్బందికి సాధ్యం కాదు సాధ్యమైనంత వరకు మూలాలను వెదికితే తప్ప. "ఇది ప్రజల చేతుల్లో ఉన్న ప్రధానమైన సమస్య అలవాట్లు, అపోహలు జీవనశైలిని మార్చుకోకుండా ఆరోగ్యం అనే ఉన్నత శిఖరాన్ని అధిరోహించడం అపోహ గానే మిగిలే ప్రమాదం ఉంది. " అందుకే ఆరోగ్యవంతులు ఎవరు అంటే ఒక్కరు కూడా లేరనే జవాబు ప్రతి చోటా వస్తుంది. ఇది నేటి భయంకర స్థితికి తార్కాణం.



# డివైడర్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి



శంకరపట్నం (జన సైన్యం):
తండ్రి కొడుకు డ్యూటీ కి వెళ్ళావా నంటూ ఫోన్ చేయడంతో అప్పటికే మృతి చెంది ఉన్న కొడుకు మృతదేహం వద్ద ఉన్న కానిస్టేబుల్ నీ కొడుకు సీరియస్ గా ఉన్నాడని ఆసుపత్రిలో చేర్పించామంటూ సమాచార ఇవ్వడంతో తండ్రి రోదిస్తూ కుటుంబ సభ్యులతో హైదరాబాదుకు తరలి వెళ్లిన సంఘటన పలువురిని కలచివేసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన ఇద్దరు మహబూబ్ అలీ, యాకూబ్ దంపతుల కుమారుడైన యూనిస్ పాషా, నారాయణ శంకరమ్మ ప్రథమ పుత్రుడైన అఖిలేష్ అలియాస్ (తరుణ్) అనే యువకులు హైదరాబాదులో గురువారం అర్ధరాత్రి డివైడర్ ఢీకొని మృతి చెందిన సంఘటన కేశవపట్నంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యూనిస్ తండ్రి మహబూబ్ అలీ డ్యూటీ కి వెళ్ళావా అంటూ శుక్రవారం ఉదయం 7:30 ప్రాంతంలో ఫోన్ చేస్తే మృతదేహం వద్ద ఉన్న కానిస్టేబుల్ ఫోన్ లిఫ్ట్ చేసి నీ కుమారుడు సీరియస్ గా ఉన్నారని, ఆసుపత్రిలో చేర్పించామని, చెప్పడంతో తండ్రి అక్కడికక్కడే కుప్పకూలి రోదిస్తూ కుటుంబ సభ్యులతో హుటాహుటిన హైదరాబాద్ తరలి వెళ్లారు. కాగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరగడంతో పోలీసులు ద్విచక్ర వాహనం పై ఉన్న నెంబర్ ప్లేట్ ద్వారా ఫోన్ చేయడంతో, వాహనదారుడైన అఖిలేష్ తండ్రికి అఖిలేష్ మృతి చెందారని పోలీసులు చెప్పారు. మృతుని కుటుంబ సభ్యులు సైతం హైదరాబాదుకు తరలి వెళ్లారు. కాగా అఖిలేష్, హైదరాబాదులోని ప్రతిమ ఆస్పత్రిలో టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడని, యూనిఫాష అమెజాన్ లో పనిచేస్తున్నారని, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మరణ వార్త విన్న మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హైదరాబాద్ తరలి వెళ్లారు. మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి పోస్ట్ మార్త్రం నిమిత్తం కూకట్ పల్లి పోలీసులు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వైద్యవిద్య ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల విద్యార్థులకు మెరుగైన ఫలితాలు

**జనసైన్యం సిటి**




దేశవ్యాప్తంగా ఎం బి బి ఎస్, ఇతర వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ( NEET) పరీక్ష ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. గత ఏడాది కంటే ఎక్కువ మంది ఉత్తీర్ణత సాధించడంతో పాటు 25 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఎంబిబిఎస్ లో, 70 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు బి డి ఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేదిక్, యూనానీ కోర్సుల్లో సీటు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది 193 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా వారిలో 176 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 165 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో 154 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. 28 మంది బాలురు పరీక్ష రాయగా 22 మంది అర్హత సాధించారు. గత ఏడాది కటాఫ్ మార్కులు బట్టి చూస్తే ఉత్తీర్ణత సాధించిన వారిలో 25 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఎం బి బి ఎస్ కోర్సుల్లో , 70 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు బి డి ఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేదిక్, యూనానీ కోర్సుల్లో సీటు వచ్చే అవకాశం ఉంది. బి. హిమణి(490) జి. సుప్రియ (485) ఎం. శివాత్మిక (473), బి. కల్పిత(466) జి. హర్షిణి(450)కె. సాయి సోనిక(449), ఎం. గౌతమి(448), ఎస్. స్నిగ్ధ(432), పి. త్రిష(424), కె. శ్రావణ్ కుమార్ (417), జి. అక్షిత(414). ఎల్. శ్రియ(408), కె. స్వాతి (407), టి. ముత్తవ్వ(406), జి. కీర్తి (402) మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వచ్చిన మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా 25మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఎం బి బి ఎస్ తో పాటు 70 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు బి డి ఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేదిక్, యూనానీ కోర్సుల్లో సీటు వచ్చే అవకాశం ఉంది.వైద్య విద్యా కోర్సులు అభ్యసించేందుకు పేద బీసీ విద్యార్థులు అరజత సాధించడం ఆనందంగా ఉందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అన్నారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. పేదలకు వైద్య విద్యను చేరువ చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆశయం మేరకు మెరుగైన విద్యాను బీసీ గురుకుల విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన అన్నారు. గురుకుల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామనడానికి ఈ ఫలితాలు ఉదాహరణ అన్నారు. అధ్యాపకులను, గురుకుల సిబ్బందిని ఆయన అభినందించారు. పేదలకు ఉన్నత విద్యను చేరువచేయడంలో బీసీ గురుకుల విద్యాలయాలు భేష్ గా పనిచేస్తున్నాయని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి. హనుమంతరావు గారు అన్నారు. వైద్య విద్యలో సీటు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. గురుకుల సిబ్బంది మరింత అంకిత భావంతో పనిచేయాలని ఆయన సూచించారు. విద్యార్థులను, అధ్యాపకులను బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి(ఎఫ్ ఎ సి), కమీషనర్ బాలమాయదేవి గారు, బీసీ గురుకుల కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు.

# సమృద్ధిగా వర్షాలు కురవాలని కనికెల అమ్మవారికి ప్రత్యేక పూజలు



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలోని బొల్లం చెరువు శివారులో ఉన్న పురాతన కనికెల అమ్మవారి ఆలయంలో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రత్యేక పూజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షిస్తూ కొడిమ్యాల రెడ్డి సంఘం రైతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సంప్రదాయం ప్రకారం ఆలయం వద్ద ఉన్న దేవుడి రాయిపై పాశం పోసి, పాయసాన్ని నైవేద్యంగా సమర్పించగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పాయస ప్రసాదాన్ని స్వీకరించారు. మహిళలు, రైతులు ట్రాక్టర్లలో ఆలయానికి చేరుకుని కనికెల అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు.మహిళలు వరుణదేవుడిని వేడుకుంటూ పాటలు పాడి, బతుకమ్మ ఆడి వర్షాలు కురవాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.అనంతరం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని రైతులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు నాయకులు. మహిళలు, రైతులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కనికెల అమ్మవారిని, వరుణదేవుడిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఆలయ పరిసరాలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయాలి

**జనసైన్యం సిటి**



రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రవాణా కమిషనర్ కార్యాలయం లో రవాణా శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు.చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేసిన మంత్రి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు. జూన్ 8 నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా వేసిన మొబైల్ స్క్వాడ్ ల పని తీరును సమీక్షించారు.త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు.అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.సమీక్షా సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్,శివ లింగయ్య డిటిసి లు రవీందర్ కుమార్, వెంకట రమణ, సురేష్ రెడ్డి , ప్రమీల, వాణి, సదానందం, ఆఫ్రిన్ ఓ ఎస్ డి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి డిజిటలైజేషన్ దిశగా జిపిఎఫ్, పింఛన్ సేవలు



**జనసైన్యం సిటి**
ప్రభుత్వ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్, పింఛన్ సేవల్లో నాణ్యత, వేగవంతం పెంచేందుకు ఈ సేవలను పూర్తిగా డిజిటలైజేషన్ చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ తెలిపారు. పింఛన్, జనరల్ ప్రవిడెంట్ ఫండ్ సేవల అదాలత్, అకౌంట్స్,ఆడిట్, పెన్షన్, జిపిఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వర్క్ షాప్ కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు.తెలంగాణ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, కలెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అదాలత్ కు విశేష స్పందన లభించింది. పింఛను, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము జమ కావడంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు ఈ అదాలత్ లో తమ దరఖాస్తులను సమర్పించారు. కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరించిన అధికారులు, మరిన్ని దరఖాస్తుల పరిష్కారానికి రిటైర్డ్ ఉద్యోగులకు, డిడిఓ లకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లోని డి డి వో లు ఆడిట్ నియమ నిబంధనలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిపిఎఫ్ పింఛన్ ప్రతిపాదనలు పంపినప్పుడు సమగ్రంగా పరిశీలించి, నియమ నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు జత చేసి పంపాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించి ప్రతిపాదన తయారీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. తద్వారా ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసిన వెంటనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి వారి ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో పొందుతారని తెలిపారు.

రిటైర్మెంట్ తేదీ ముందుగానే తెలుస్తుంది కాబట్టి మూడు నెలల ముందే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. ఉద్యోగి, అధికారి, ఉన్నతాధికారి, ట్రెజరీ అధికారులు సమన్వయంతో ఈ ప్రతిపాదనలు పంపిస్తే విరమణ పొందిన వారికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన జిపిఎఫ్ పింఛను సమస్యల పరిష్కారం కోసం అన్ని జిల్లాల్లో అదాలత్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అలాగే శాఖల వారీగా కూడా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తున్నామని, పోలీస్, అటవీ తదితర శాఖలో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయిందని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఆడిట్ అభ్యంతరాలు పింఛన్ జిపిఎఫ్ సమస్యలు ఈ అదాలత్ లో పరిష్కరిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డిజిటలైజేషన్ సేవలు ప్రారంభించామని, ఆర్థిక వ్యవసాయ తదితర శాఖలు మోడల్ గా ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో పూర్తి డిజిటలైజేషన్ దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పింఛను, జిపిఎఫ్ సమస్యలు పరిష్కారం కాక, అసలు సమస్య ఎక్కడ ఉందో తెలియక అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ వేదిక వారి ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు. ఆడిట్ అభ్యంతరాలు, అకౌంట్స్ సందేహాలు ఈ కార్యక్రమం ద్వారా డీడీవోలు నివృత్తి చేసుకునే అవకాశం వచ్చిందని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవనం గడిపేందుకు పింఛన్ జిపిఎఫ్ ఎంతగానో ఉపయోగపడతాయని, అందువల్ల డి డి వో లు అప్రమత్తంగా ఉండి సరైన విధంగా ప్రతిపాదనలు పంపాలని అన్నారు. విరమణ పొందిన వెంటనే వారికి సొమ్ము వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ నరేష్ కుమార్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ అనిల్ సోనార్కర్, జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు, కలెక్టరేట్ ఏవో సుధాకర్, వివిధ శాఖల డి డి వో లు, ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్లు, సబ్ ట్రెజరీ అధికారులు పాల్గొన్నారు.

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్.

**జనసైన్యం సిటి**



పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల (టీఆర్‌డబీ) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.